మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్

హాజరుకావాలని హరీశ్‌రావుకు ఆహ్వానం

సదాశివపేట, డిసెంబర్ 30: అయ్యప్ప స్వామి 29వ ఇరుముడి మహాపడి పూజకు రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ సోమవారం ఆహ్వానపత్రిక అందజేశారు. నూతన సంవత్సరం జనవరి 1న స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించే మహాపడి పూజలో పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని హరీశ్‌రావును కోరారు. ముందుగా అయ్యప్పస్వామి మూల విరాట్‌కు అష్టాభిషేకం, గణపతి హోమం, ఇరుముడి, తులాభారం అనంతరం మహాపడి పూజ, ఆశీర్వచనం, మహా ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని మున్సిపల్ వైస్ చైర్మన్, గురుస్వామి చింతా గోపాల్ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆహ్వానపత్రిక అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్‌పాటిల్, నాయుడుగురు స్వామి, అయ్యప్పస్వాములు సోమశేఖర్, సత్యంగౌడ్ తదితరులు ఉన్నారు.

మహాపడి పూజలో ప్రొటెం మాజీ చైర్మన్

ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న అయ్యప్ప భక్తులు

పటాన్‌చెరు, డిసెంబర్ 30: ఘనపూర్ గ్రామంలో జరిగిన అయ్యప్పస్వామి మహాపడి పూజలో ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం పటాన్‌చెరు మండలం ఘనపూర్ గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు కృష్ణకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజకు హాజరైన ఆయన్ను ఘనంగా సన్మానించారు. అయ్యప్పస్వామి దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

మాట్లాడుతున్న నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 30: పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను పునరుద్ధరించాలని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి రాహుల్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బైపాస్ రోడ్డులోని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను వెంట నే పరిష్కరించాలన్నారు. పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సీపీఎస్‌తో ఉద్యోగులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పీఆర్‌సీని వెంటనే ఇవ్వాలన్నారు. నాయకులు రవి, బస్వరాజ్, నర్సింహులు, కపిల్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 30: సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జైపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 15 కోట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా సెలవుగా ప్రకటించాలన్నారు. దేశంలో కులాలు, మతాల వారీగా పండుగలకు వారి గురువుల జయంతికి సెలవులు ఇచ్చారని, గిరిజనులకు మాత్రమే సెలవు ఇవ్వలేదన్నారు. 29 రాష్ట్రాల్లో లంబాడాలకు ఏకైక గురువుగా పేర్కొన్నారు. ఆయన జయంతి రోజున దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత పూజలతోపాటు సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సంస్కృతి సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ నిర్వహిస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లకావత్ కుమార్, అశోక్, సురేశ్‌నాయక్, మోహన్‌నాయక్, సుభాష్, శ్రీకాంత్‌నాయక్, ఓకార్ పాల్గొన్నారు.

ఐఐటీహెచ్‌లో వర్క్‌షాప్

కంది, డిసెంబర్ 30: కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి తెలిపారు. జనవరి 3, 4 తేదీల్లో వర్క్‌షాప్ ఉంటుందని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో స్థిరమైన ఖనిజాభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం, ప్రధాన ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడంపై ప్రణాళికలు రూపొందించడం, సంస్థాగత భాగస్వామ్యాలను బలోపేతం చేయడమే వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రపంచ ప్రముఖ నిపుణులు పలు అంశాలపై చర్చిస్తారని తెలిపారు.

పద్మశాలీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ కాశీనాథ్

జహీరాబాద్, డిసెంబర్ 30: పద్మశాలీ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణ ఎస్ఐ కాశీనాథ్ ఆవిష్కరించారు. సోమవారం మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలోని పద్మశాలీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు మనోహర్, నాందేవ్, తుకారం, విఠల్, శివరాజ్, వెంకటయ్య, విఠల్, శ్రీనివాస్, ప్రకాశ్, ప్రభు, విజయ్, రామ్‌దాస్, శ్రీనివాస్, రామలింగం, సత్యనారాయణ, లక్ష్మణ్, పండరి, జగన్ పాల్గొన్నారు.

వృద్ధ దంపతులకు చేయూత

వృద్ధులను పరామర్శిస్తున్న ఆనంద కృష్ణారెడ్డి

బొల్లారం, డిసెంబర్ 30: వయోభారంతో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు స్థానిక సంఘ సేవకుడు ఆనంద కృష్ణారెడ్డి అండగా నిలిచారు. పెన్షన్ తీసుకోవడానికి వచ్చిన వృద్ధ మహిళ గోసను విన్న కృష్ణారెడ్డి సోమవారం మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్‌లో నివసించే వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వృద్ధురాలి భర్త రామకృష్ణను పలకరించి భోసా కల్పించి నిత్యావసర సరుకులు అందజేశారు.

పస్తులతో ప్రత్యేక తరగతులకు..

హడ్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

- ఇబ్బందులు పడుతున్న పదో తరగతి విద్యార్థులు
- చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్న వైనం
- ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటున్న తల్లిదండ్రులు

జహీరాబాద్, డిసెంబర్ 30: ప్రత్యేక తరగతులకు పదో తరగతి విద్యార్థులు పస్తులతో హాజరవుతున్నారు. ఉదయం హడావిడిగా పాఠశాలలకు వచ్చి స్పెషల్ క్లాసులకు హాజరై తిరిగి ఇంటికి చేరేసరికి సాయంత్రం అవుతున్నది. మధ్యాహ్న భోజనం తప్ప ఉదయం బ్రేక్ ఫాస్ట్, సాయంత్రం అల్పాహారం వంటివి తెచ్చుకోవాడానికి సమయం లేకపోవడంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు అధికారులు పాఠశాలలో సాయంత్రం 4.15 గంటల నుంచి 5.15 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా పక్క గ్రామాల నుంచి మండల కేంద్రాల్లోని పాఠశాలలకు హాజరవుతున్న విద్యార్థులకు అందించే అల్పాహారం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఆకలితో ప్రత్యేక తరగతులకు హాజరు కావాల్సిన పరిస్థితి నెలకొన్నది.

నియోజకవర్గంలో 4,076 మంది విద్యార్థులు

జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ పట్టణం, జహీరాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 4,076 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా పేద, మధ్య తరగతులకు చెందిన విద్యార్థులే చదువుకుంటారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు ఇంటి నుంచి త్వరగా బయలుదేరవడంతో ఉదయం బ్రేక్స్ ఫాస్ట్, భోజనం చేయకుండానే బడికి వెళ్తున్నారు. మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తున్నా తిరిగి ఇంటికి చేరుకురే సరికి రాత్రి అవుతున్నది. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించేవారు. కానీ, ప్రస్తుతం పాఠశాలలో అల్పాహారం అందించకపోవడంతో విద్యార్థులు ఆకలితోనే పాఠాలు వినాల్సిన పరిస్థితిని నెలకొంది. సాయంత్రం ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలంటే ఆకలి బాధ కూడా తీరాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిరాగ్‌పల్లిలో గోవా మద్యం పట్టివేత

పట్టుకున్న మద్యం, నిందితులతో జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

జహీరాబాద్, డిసెంబర్ 30: న్యూఇయర్ వేడుకల కోసం గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఆదివారం రాత్రి ముంబాయి-హైదరాబాద్ జాతీయ రహదారి-65 మొగుడంపల్లి మండలంలోని చిరాగ్‌పల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా గోవా నుంచి హైదరాబాద్‌కు కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. కారులో తనిఖీ చేయగా 64 బాటిళ్లు లభించాయి. వాటి విలువ రూ.1.60 లక్షల వరకు ఉంటుందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కారుతోపాటు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, సిరిసిల్ల, జగిత్యాల ప్రాంతాలకు చెందిన కృష్ణ, రామ్, మారుతి, అజయ్‌లను అరెస్టు చేసినట్టు తెలిపారు. మరోచోట 34 బాటిళ్లు తీసుకొని వస్తున్న వ్యక్తి ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిని చూసి పారిపోయారు. బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వీబీ కమలహాసన్‌రెడ్డి, మెదక్ డీసీ హరికిషన్ తెలిపారు. కార్యక్రమంలో డీటీఎఫ్ శంకర్, జహీరాబాద్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నవీన్ చంద్ర, రమేశ్ పాల్గొన్నారు.

గ్యాస్ కంపెనీ ఏర్పాటు వద్దని నిరసన

గ్యాస్ కంపెనీ వద్దని నిరసన వ్యక్తం చేస్తున్న మద్రి గ్రామస్తులు

కోహీర్, డిసెంబర్ 30: టోరెంట్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు వెంటనే నిలిపివేయాలని మద్రి గ్రామస్తులు సోమవారం కంపెనీకి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాల మధ్య గ్యాస్ కంపెనీ ఏర్పాటు చేస్తే నష్టపోతామన్నారు. పొలాల వద్ద చెరుకు వ్యర్థాలను తగులబెడుతామని, అక్కడ గ్యాస్ కంపెనీ ఉంటే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. గ్యాస్ లీకేజీల భయంతో భూములు ఎవరూ కొనుగోలు చేయరని చెప్పారు. పైపులైన్ కూడా గ్రామం మధ్యలో నుంచి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం బయట నుంచి పైపులను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. అధికారులు స్పందించి పనులు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మొగులయ్య, రాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత గ్రామాలే లక్ష్యం

అన్నారంలో క్షయ క్యాంపు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి మధుకర్

గుమ్మడిదల, డిసెంబర్ 30: క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని మండల వైద్యాధికారి ఎస్.మధుకర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అన్నారంలో గుమ్మడిదల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో ఎక్స్‌రే క్యాంపు ఏర్పాటు చేసి 115 మందికి ఎక్స్‌రే తీశారు. ఇందులో 12 మందికి క్షయ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. వారికి చికిత్స ప్రారంభిస్తామని డాక్టర్ మధుకర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో శ్రీనివాస్‌రావు, జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ, టీబీ ఫీల్డ్ ఆఫీసర్ చందు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సభాఅఫ్రీన్, జీపీ కార్యదర్శి సంగీతా, మాజీ సర్పంచ్‌లు మురళి, జయశంకర్‌గౌడ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, బాలకిషన్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

హోతి(బి) గ్రామంలో శనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి లావణ్య

జహీరాబాద్, డిసెంబర్ 30: మండలంలోని హోతి(బి) గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను సోమవారం మండల వ్యవసాయాధికారులు పరిశీలించారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు ఉచితంగా పంపిణీ చేసిన ఎన్‌బీఈజీ-49 రకం శనగ విత్తనాలతో సాగుచేసిన పంటను వ్యవసాయాధికారి లావణ్య పరిశీలించారు. పంటలకు ఆశించే తెగుళ్లు, చీడపురుగుల నివారణకు సకాలంలోనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమెవెంట వ్యవసాయ విస్తరణ అధికారి వీరేందర్ ఉన్నారు.

జాబ్ మేళాకు స్పందన

సదాశివపేట, డిసెంబర్ 30: సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. దాదాపు 29 కంపెనీలు పాల్గొన్నాయి. మెడిప్లస్, జెప్టో, అరబిందో, ఫుషన్ ఫైనాన్స్, జేకే పెన్నార్ తదితర కంపెనీలు పాల్గొని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించారని కళాశాల ప్రిన్సిపాల్ బంగ్లా భారతి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిద్దులు, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ శరవయ్య, ఆర్గనైజేషన్ మేనేజర్ మాధవి, మేనేజర్ ప్లేస్‌మెంట్ సెల్ రాము, సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలి

ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ చెన్నూరి రూపేశ్ సోమవారం ప్రకటనలో కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. అక్రమంగా మద్యాన్ని అరికట్టేందుకు వాహన తనిఖీలు చేపట్టామని తెలిపారు. డిసెంబర్ 31న సాయంత్రం పెట్రోలింగ్‌తోపాటు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసేయాలని ఆదేశించారు. ఎలాంటి సమాచారం ఉన్నా 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 87126 56739కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హత్నూర, డిసెంబర్ 30: మండలంలోని బోర్పట్ల శివారులోని 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం దాని పరిధిలోని ఆరు సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సంజీవరావు తెలిపారు. గుండ్లమాచునూర్, తుర్కలఖానాపూర్, వడ్డెపల్లి, రెడ్డిఖానాపూర్, హత్నూర, కొన్యాల సబ్‌స్టేషన్లకు మంగళవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం వరకు మూడు గంటలపాటు సరఫరా నిలిపేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలవిహార్ పార్కు పనుల పరిశీలన

రామచంద్రాపురం, డిసెంబర్ 30: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలోని బాలవిహార్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ పుష్పానగేశ్ బల్లియా ఏఈ ఫైజెన్, విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీప్రియతో కలిసి పరిశీలించారు. పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె ఆరా తీశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయిస్తే హార్టికల్చర్ శాఖ గ్రీనరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. పార్కు పనుల్లో వేగం పెంచి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏఈకి సూచించారు. పార్కు చుట్టూ మోడల్ లైటింగ్ వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఈకి సూచించారు. అన్ని హంగులతో బాలవిహార్ పార్కుని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐలేశ్, నగేశ్, మల్లేశ్, శాంతమ్మ, సి.మల్లేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర్‌పల్లిలో వ్యక్తి దారుణ హత్య

కంది, డిసెంబర్ 30: వ్యక్తిని గొంతుకోసి దారుణంగా హత్య చేసిన ఘటన కంది మండలం ఉత్తర్‌పల్లి శివారులో సోమవారం చోటుచేసుకుంది. గ్రామ పరిధిలోని ఫ్లిప్‌కార్ట్ కంపెనీకి సమీపంలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం ఆధారాలు సేకరించి మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడు ఎం.రాజు (34)గా పోలీసులు గుర్తించారు. ఓ పరిశ్రమకు చెందిన క్యాంటీన్‌లో పని చేస్తూ సంగారెడ్డి పట్టణంలోని బైపాస్‌లోని ఎల్ఐజీలో అద్దెకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య సుమలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి హత్యకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సంగారెడ్డి రూరల్ సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.



ఫరీదుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఫరీదుద్దీన్ సేవలు చిరస్మరణీయం

జహీరాబాద్, డిసెంబర్ 30: దివంగత నేత, మాజీ మంత్రి ఎండీ ఫరీదుద్దీన్ సేవలు చిరస్మరణీయమని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి ఫరీదుద్దీన్ స్వగృహంలో ఏర్పాటు చేసిన 3వ వర్ధంతికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫరీదుద్దీన్ రాజకీయ నేతగా ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. అంతకుముందు ప్రభు త్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్ హాజరై ఫరీదుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఏరియా దవాఖానలో ఫరీదుద్దీన్ అభిమానులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీజీఐడీసీ మాజీ చైర్మన్ తన్వీర్ హైమద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, నర్సింహులు, వెంకటేశం, నాయకులు గుండప్ప, విజయ్‌కుమార్, నర్సింహారెడ్డి, నర్సింహులుగౌడ్, వెంకటేశం, బండి మోహన్ ఉన్నారు.

మోతీమాత జాతరకు ఆహ్వానం

జహీరాబాద్, డిసెంబర్ 30: గిరిజనుల ఆరాధ్యదైవమైన మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలోని మోతీమాత జాతరకు రావాలంటూ ఆలయ కమిటీ సభ్యులు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ అధ్యక్షుడు కేసుసింగ్ రాథోడ్‌ను సన్మానించారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

కల్హేర్, డిసెంబర్ 30: ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో గ్రామ పంచాయతీ కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, వెంటనే వేతనాలను మంజూరు చేయాలని సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బకాయి వేతనాలు చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం ఎంపీడీవో రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు అందక అప్పులతో సావాసం చేస్తున్నామని వాపోయారు. కొన్ని పంచాయతీల్లో నిధులు ఉన్నా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేస్తూ చెత్తాచెదారం లేకుండా నిత్యం శ్రమిస్తున్న కార్మికుల పొట్ట కొడుతున్నదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. నిబంధనల ప్రకారం గ్రామాల్లో కార్మికులను ఏర్పాటు చేసి పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా వేతనాలు చెల్లించాలని కాస్మాటిక సరుకులు అందించాలన్నారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు సాయి లు, ఎల్లయ్య, దశరథ్, సుధాకర్, సంజీవులు, నారాయణ, యోహన్, సాయిలు ఉన్నారు.

బిల్లుల చెల్లింపులో జాప్యమెందుకు?

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న తుడుము సుభాష్

మునిపల్లి, డిసెంబర్ 30: చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తుడుము సుభాష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామంలో చేయించిన అభివృద్ధి పనులకు అధికారులు ఎంబీలు తయారు చేశారని, ఆ నిధులు సైతం పంచాయతీ ఖాతాలో జమ అయ్యాయన్నారు. మంజూరైన బిల్లులు ఇవ్వలంటూ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఖమ్మంపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి చేసిన తీర్మానం కాదని మళ్లీ తీర్మానం ఇవ్వాలని కార్యదర్శి షరతులు పెడుతున్నాడని ఆరోపించారు. రూ.2 లక్షల అభివృద్ధి పనులకు పంచాయతీ కార్యదర్శి రూ.50 వేలు లంచం అడిగితే రూ.25 వేలు ఇచ్చినా ఇప్పటివరకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. గ్రామంలో చేసిన రూ.6 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తిని కాబట్టే బిల్లులు ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు చేసినట్లు అధారాలు ఉన్నా దళితుడినైన నన్ను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. కలెక్టర్ స్పందించి బిల్లులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మునిపల్లి మాజీ జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్‌కు సైతం బిల్లులు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేశారని వారం క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు.

సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం

ఉపాధ్యాయుడు సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వట్‌పల్లి, డిసెంబర్ 30: సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో ఉన్నతమైనదని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మాణయ్య అన్నారు. మండల పరిధిలోని పోతులబోగుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బిజ్జ సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం సోమవారం వట్‌పల్లి ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా బిజ్జ సత్యానారాయణ దంపతులను పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు, పీఆర్‌టీయూ మండల సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు దిగంబర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు, గౌరవ అధ్యక్షుడు తులసీరాం రాథోడ్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేవీసింగ్, అందోల్ మండల విద్యాధికారి కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్ధేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదాధికారులను నియమించాలి

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 30: గ్రామ సంఘాల స్థాయి నుంచి జిల్లా సమాఖ్య వరకు నాయకత్వ మార్పిడి వచ్చే మార్చిలోగా పూర్తి చేసి నూతన పదాధికారులను నియమించాలని డీఆర్డీవో జ్య